

చేగూర్‌లో సీఎస్ శాంతికుమారి పర్యటన ఏర్పాట్లపై స్థానిక నాయకులతో చర్చిస్తున్న అధికారులు

నేడు చేగూర్, కొత్తూర్‌లో సీఎస్ శాంతికుమారి పర్యటన

నందిగామ/కొత్తూర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా కొత్తూర్, నందిగామ మండలాల్లో రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి పర్యటించనున్నారు. గురువారం ఉదయం 10.30గంటలకు నందిగామ మండలంలోని చేగూర్ గ్రామంలో నిర్వహిస్తున్న గ్రామసభలో సీఎస్ పాల్గొంటారు. అనంతరం కొత్తూర్ పాత మున్సిపాలిటీ వద్ద నిర్వహించే వార్డుసభలో పాల్గొంటారు. ఆమెతో పాటు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రానున్నారు. ఈ సందర్భంగా బుధవారం సీఎస్ పర్యటన ఏర్పాట్లను నందిగామ తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి ఇతర అధికారులు పర్యవేక్షించారు. స్థానిక నాయకులతో కలిసి సభ జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, ఆవుల శివ, పబ్బె శ్రీశైలం, రవికుమార్, వెంకటాచారి పాల్గొన్నారు.



రహదారి భద్రతా నిబంధనలు పాటిద్దాం

రహదారి భద్రత నిబంధనలు పాటించాలని కందుకూరులోని పాఠశాల, కళాశాల విద్యార్థులు హైవేపై మానవహారంగా మారి అవగాహన కల్పించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మండల విద్యాధికారి హెచ్.నర్సింహ్మా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సరిత మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్‌లో ప్రయాణించేప్పుడు సీటు బెల్టు తప్పక పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, కొండల్ రెడ్డి, ఉపాధ్యాయులు స్వామి, ఎల్.శేఖర్, సీఆర్‌పీ ఎన్. వెంకటేష్, నాయకులు వినోద్‌చారి పాల్గొన్నారు.

కందుకూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి)

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

» రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా



ఆయిల్‌పామ్ పంటను పరిశీలిస్తున్న యాస్మిన్ బాషా

షాద్‌నగర్ రూరల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): తక్కువ పెట్టుబడితో ఆయిల్‌పామ్ సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల, కొండన్నగూడ గ్రామాల్లో బుధవారం ఆమె పర్యటించారు. ఆయిల్‌పామ్ తోపాటు ఇతర పంటలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే కొండన్నగూడ శివారులో వెంకట్‌రెడ్డి నిర్వహిస్తున్న రీలింగ్ యూనిట్‌ను సందర్శించారు. వెలిజర్ల గ్రామానికి చెందిన మనోహర్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి సాగు చేసిన ఆయిల్‌పామ్ పంటను, జీడిమెట్లలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి తీసుకువచ్చి సాగు చేసిన పత్యా నాయక్ కూరగాయల పంటలను పరిశీలించారు. ఆమె వెంట జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్, సహాయ ఉద్యాన సంచాలకులు కిషన్ రావు, జాయింట్ డైరెక్టర్ లత, ఏఎస్ఓ నాగరత్న, కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు రెడ్ అలర్ట్

తనిఖీలు నిర్వహించిన భద్రతా బలగాలు

శంషాబాద్ రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి రెడ్ అలర్ట్ ప్రకటించారు పోలీస్ ఉన్నతాధికారులు. రిపబ్లిక్ డే ను పురస్కరించుకుని భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సీఐఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు, అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. డిపార్చర్, అరైవల్, పార్కింగ్ తదితర ప్రాంతాల్లో నిఘాను పెంచారు. డాగ్‌స్క్వాడ్, బాంబు స్క్వాడ్‌లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. సందర్శకుల పాసులను నిలిపివేశారు. నేటి నుంచి ఈ నెల 30 తేదీ వరకు పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలు అమల్లో ఉంటాయని ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి.

'ఒకే దేశం- ఒకే విద్యార్థి' ఐడీ నినాదంతో కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన అపార్(ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ)కి అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీంతో సజావుగా ముందుకు సాగడం లేదు. విద్యార్థులకు సంబంధించిన ఆధార్ వివరాలతో స్కూల్‌లో నమోదైన వివరాలు కొన్ని సరిపోలకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు కదలడం లేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 15 శాతం కూడా నమోదు పూర్తి కాలేదు. మరో వైపు ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు కూడా ఈ నెలాఖరుతో ముగియనుంది. గడువు ముగిసే నాటికి అపార్ నమోదు 50 శాతం కూడా పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు.



'అపార్'కు అవరోధాలు!

15 శాతానికి మించని నమోదు

విద్యార్థుల అడ్మిషన్ రికార్డులు, ఆధార్‌లో తేడాలు

అక్షర దోషాలు ఉన్నా నమోదుకు ఇబ్బందులు

తల్లిదండ్రుల అనుమతి తీసుకోవడంలో ఆలస్యం

ఉమ్మడి జిల్లాలో నత్తనడకన నమోదు

జిల్లాల వారీగా అపార్ నమోదు వివరాలు

	రంగారెడ్డి	మేడ్చల్	వికారాబాద్
విద్యాసంస్థలు	3,275	2,383	1,367
విద్యార్థులు	9,05,740	8,86,224	1,49,257
నమోదు	1,26,000	1,07,303	19,820
శాతం	13.91	12.11	13.28

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం అపార్‌ను ప్రవేశపెట్టే ఉద్దేశం మంచిదే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలపై సరైన అధ్యయనం చేయకుండానే హడావిడిగా ఈ ప్రక్రియ చేపట్టడంతో ఆశించిన స్థాయిలో నమోదు కావడం లేదు. అదే విధంగా జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ కారణంగా వీటి ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్లు లేని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాస్తవానికి అపార్ పేరుతో స్కూల్ నుంచి కళాశాల వరకు చదివే ప్రభుత్వ , ప్రైవేటు విద్యార్థులందరికీ కొత్తగా ప్రభుత్వం జారీ చేసే కార్డు అత్యంత కీలకంగా కానుంది. ఇందులో విద్యార్థుల చదువు ఆరంభం నుంచి

మిగతా 5వ పేజీలో...

అన్నింటికీ ఇదే ప్రామాణికం

కార్డులో ప్రతీ విద్యార్థికి సంబంధించిన వ్యక్తిగత వివరాలతో పాటు కుటుంబ వివరాలను నమోదు చేస్తారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఎక్కడెక్కడ విద్యాభ్యాసం జరిగింది? ఏ తరగతిలో ఎన్ని మార్కులు వచ్చాయి? అనే వివరాలన్నీ ఇందులో నమోదవుతాయి. ఈ వివరాలు కేవలం కేంద్ర ప్రభుత్వానికి తప్పా ఎవరికీ తెలియకుండా సమాచార భద్రత పాటిస్తారు. విద్యార్థుల ఉన్నత చదువులతో పాటు ఉపకార వేతనాలు, విద్యార్థుల బదిలీ కౌన్సెలింగ్, విదేశీ విద్య, వివిధ ప్రాజెక్టుల రూపకల్పన, ఉద్యోగ, ఉపాధి అవసరాలన్నింటికి ఈ అపార్ కార్డు ప్రామాణికం కానుంది.



రికార్డులను పరిశీలిస్తున్న భగీష్‌మిశ్ర

విధుల్లో నిర్లక్ష్యం తగదు

కందుకూరు,జనవరి 22(ఆంధ్రజ్యోతి): సంచార పశు అంబులెన్స్ ద్వారా విధులు నిర్వర్తించే సిబ్బంది నిర్లక్ష్యం చేయవద్దని ఆ ప్రాజెక్టు రాష్ట్ర అధికారి డాక్టర్ భగీష్‌మిశ్ర సూచించారు. బుధవారం మండల కేంద్రంలో సంచార పశు అంబులెన్స్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, పశువులకు చికిత్సలు అందించడంలో అలసత్వం చేయవద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, జిల్లా అధికారి రాజబాబు, టెక్నీషియన్ సాయికృష్ణ, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపులో సిరోలిపంతూ, ఈవో స్నేహలత

మైసిగండి మైసమ్మ హుండీ లెక్కింపు


ఆదాయం రూ.15.04 లక్షలు

కడ్తాల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మైసిగండి మైసమ్మ ఆలయంలో మంగళవారం హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఫౌండర్‌ట్రస్టీ రామావత్ సిరోలిపంతూ, ఈవో స్నేహలత, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శేఖర్ సమక్షంలో హుండీలను లెక్కించారు. 76 రోజులకు గాను రూ.15,04,074 ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో స్నేహలత తెలిపారు.

ఆయిల్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

» రూ.10 కోట్ల పైగా నష్టం

» తప్పిన పెను ప్రమాదం



దగ్ధమైన యంత్రాలు

షాద్‌నగర్‌రూరల్, జనవరి22(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం అన్నారం శివారులోని బీఆర్ఎస్ ఆయిల్ పరిశ్రమలో మంగళవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పరిశ్రమ వర్గాల కథనం ప్రకారం.. విద్యుతాఘాతంతో నూనె ట్యాంకర్‌కు మంటలు అంటుకున్నాయి. ఇది గమనించిన కార్మికులు మంటలను ఆర్పేందుకు జనరేటర్‌ను ఆన్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. మంటలు విపరీతంగా చెలరేగి మిగతా ఆయిల్ ట్యాంకర్లు కూడా కాలిపోయాయి. మంటల ధాటికి ట్యాంకర్లు పగిలి పోవడంతో సుమారు ఐదు వందల టన్నుల ఆయిల్ మంటల్లో కాలి పోయింది. పరిశ్రమ అంతా ఆయిల్ నిండి పోయింది. నష్టం విలువ సుమారు 10 కోట్లకు పైగా ఉంటుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. మంటలు తీవ్రంగా అంటుకోవడంతో సిబ్బంది అగ్ని మాపక యంత్రానికి సమాచారం ఇచ్చారు. ఫైర్ వాహనం గంటన్నర ఆలస్యంగా రావడంతో జరగాల్సిన నష్టం జరిగిపోయింది. మంటలు అంటుకున్న సమయంలో పరిశ్రమలో సుమారు 100మందికి పైగా కార్మికులు పని చేస్తున్నట్లు సమాచారం. ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

రెండో రోజు 360 సభలు

199 గ్రామ, 161 వార్డు సమావేశాలు

యాచారం మండలంలో ఇందిరమ్మ ఇళ్లపై నిలదీత

గడ్డమల్లాయగూడలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం



వార్డు సభలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి

రంగారెడ్డి అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గ్రామ, వార్డు సభలు రెండో రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. రైతుభరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన ఈ సభల్లో యాచారం మండలం మినహా మిగతా అంతటా సజావుగా కొనసాగాయి. అర్హుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించారు. ఆయా జాబితాల్లో పేర్లు లేని అర్హుల

మిగతా 6వ పేజీలో...

అర్హులందరికీ పథకాలు

కలెక్టర్ నారాయణరెడ్డి

మహేశ్వరం, జనవరి 22 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలో నిర్వహించిన వార్డు సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాల జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలను సమర్పిస్తే పరిశీలన అనంతరం రైతుభరోసా అందస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ సైదులు, కమిషనర్ వాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ హేమలత పాల్గొన్నారు.

బాలరాముడికి ఘన పూజలు

» సీతారామచంద్రమూర్తులకు పుష్పార్చన

» అలరించిన భజన మండలి గీతాలు



పుష్పార్చనలో ఆలయ చైర్మన్ దంపతులు, భక్తులు

కేశంపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): అయోధ్యలో బాల రాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ చేసి ఏడాది పూర్తి కావడంతో కేశంపేట మండల కేంద్రంలోని సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్రమూర్తులకు రాఘవశర్మ ఆధ్వర్యంలో సహస్ర పుష్పార్చన జరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ మఠం చంద్రశేఖర్-చందన, డాక్టర్ రవీందర్- శోభారాణి దంపతులు దేవతామూర్తులకు సహస్ర పుష్పార్చన చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో రామచంద్రమూర్తిని కీర్తిస్తూ భజన మండలి పాడిన పాటలు ఎంతగానో అలరించాయి. ఆలయాన్ని పూలు, విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులను అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం గ్రామంలో ఉత్సవమూర్తులతో ఊరేగింపు నిర్వహించారు. మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్యాచారి, ఆలయ కమిటీ కార్యదర్శి శేఖర్, సభ్యులు నక్క చంద్రశేఖర్, యుగేందర్, మురళి, తలసాని ప్రభాకర్‌రెడ్డి, కడియాల నర్సింహ, అనసూయ, గుంటి కుమార్, ఆంజనేయులు, యాదయ్య, నర్సింహ, మల్లయ్య, లక్ష్మారెడ్డి, రామ్‌రెడ్డి, వెంకటయ్య, రామకృష్ణచారి, వెంకట్‌రెడ్డి, పాండు గౌడ్, తలసాని సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం 5
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పోరాట యోధుడు సర్వాయి పాపన్న 5
ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దుద్యాల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): లబ్ధిదారులు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. బుధవారం దుద్యాల మండలంలోని గౌరారం, పోలెపల్లి, చెట్టుపల్లి తండాలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లకు 19, రేషన్ కార్డులకు 167, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 20, రైతు భరోసాకు 66 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కిషన్‌నాయక్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాబు, ఏవో హిమబిందు, ఆర్ఐ నవీన్, సీసీ వెంకటయ్యగౌడ్, పులిందర్ పాల్గొన్నారు.

తాండూరు బల్దియాకు కొత్త ఫర్నిచర్



తాండూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సిపాలిటీకి అసెంబ్లీని తలపించేలా కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేశారు. దాదాపు రూ.15 లక్షలు వెచ్చించినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 26న ముగిసే పాలకవర్గ సమావేశాల కోసమని తెప్పించారని సమాచారం. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు జీతాలు జమ కాలేదు. మూడు రోజుల్లో ముగిసేదానికి ఇంత ఖర్చు చేయాల్సిన అవసరమా అని పలువురు చర్చించుకుంటున్నారు. అవసరం లేని వాటికి ఇంజినీరింగ్ అధికారులు ప్రాధాన్యతనిస్తూ నిధులు ఖర్చు చేస్తున్నారు. అడిగే వారు లేరని మున్సిపల్ అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు


మాట్లాడుతున్న ఆర్డీవో చంద్రకళ

చేవెళ్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరు ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ప్రతీ ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తామని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభల్లో భాగంగా బుధవారం చేవెళ్ల మండలం చేవెళ్ల, ఊరెళ్ల, అంతారం, కేసారం, రేగడిఘనాపూర్, తల్లారం, రామన్నగూడ, కుమ్మెర, నాన్‌చెరువు, దామరగిద్ద, బస్తేపూర్, ఎన్కెపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. అంతారం సభలో ఆర్డీవో పాల్గొన్నారు. పథకాలకు సంబంధించి వినతిపత్రాలను స్వీకరించారు. తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు. ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలపై నేరుగా ఫోన్ చేయొచ్చు

ప్రజలకు చేరువుగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి



పరిగి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలకు మరింత చెరువ అయ్యేందుకు శ్రీకారం చుట్టారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నప్పటికీ, తనను కలిసే అవకాశం లేనివారు నేరుగా ఫోన్ చేసి సమస్యను చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆంధ్రజ్యోతికి తెలిపారు. దీనికి సంబంధించి ఫోన్‌నంబర్, స్కాన్‌తో ఉన్న బ్రోచర్‌ను మంగళవారం పరిగిలో విడుదల చేశారు. ప్రభుత్వ పథకాలు, వ్యక్తిగత సమస్యలతోపాటు, గ్రామాల్లో ముఖ్యమైన సమస్యలపై నేరుగా ఫోన్ చేసి తెలపవచ్చు. ప్రజలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 07948058577 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఫోన్ చేసిన వ్యక్తి వివరాలు, సమస్యపై రిజిస్టర్‌లో నమోదు చేసుకుంటామని పేర్కొన్నారు.

అందుబాటులోకి అనంతగిరి ఘాట్‌రోడ్డు

వికారాబాద్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): అనంతగిరి నుంచి కేరెల్లి మార్గంలో ఘాట్ రోడ్డులో రోడ్డు పనులు గత కొద్ది రోజులు గా జరుగగా ప్రస్తుతం అందుబాటులోకి వచ్చింది. గతంతో ఈ దారి గుండా వెళ్లే వారు బుగ్గ మీదుగా రాకపోకలు సాగించగా ప్రస్తుతం ఘాట్ రోడ్డులో సీసీ రోడ్డు పనులు పూర్తి కావడంతో ఈ దారి గుండా వాహనాలు వెళ్లేందుకు వీలు కల్పించారు. దీంతో ప్రస్తుతం అనంతగిరి నుంచి కేరెల్లికి ఈ దారి గుండా వాహనాలు వెళుతున్నాయి.

పరిగిలో హౌజింగ్ డీఈఈ కార్యాలయం

పరిగి, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): గృహనిర్మాణ శాఖ తిరిగి వచ్చేసింది. గతంలో ఈ శాఖను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా తొలిగించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకాన్ని అమలు చేస్తున్నది. ఇందులో భాగంగానే గృహనిర్మాణ శాఖను తిరిగి తీసుకొచ్చింది. పరిగిలో సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించనుంది. డీఈఈ, ఏఈఈ పోస్టులను కేటాయించింది. పరిగి డీఈఈగా ముకారం, ఏఈఈగా సముదానిలను నియమించింది. ఈ మేరకు పరిగి డీఈఈ, ఏఈలుగా వారు బాధ్యతలు స్వీకరించారు. త్వరలో కార్యాలయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.

లో దుస్తుల్లో నిషేధిత లైటర్లు

శంషాబాద్ రూరల్,జనవరి22(ఆంధ్రజ్యోతి): విమానంలో లోదుస్తుల్లో మూడు నిషేధిత లైటర్లు తీసుకెళ్తున్న యువతిని ఆర్జీఐఏ పోలీసులు పట్టుకున్నారు. సీఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... బీహార్‌కు చెందిన యువతి (21) బుధవారం ఉదయం 7.30 గంటలకు ఇండిగో విమానంలో ముంబై వెళ్లడానికి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సీఐఎస్ఎఫ్ అధికారుల తనిఖీల్లో యువతి లోదుస్తుల్లో లైటర్లను గుర్తించి ఆమెను అదుపులోకి తీసుకుని ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే అంతర్జాతీయ విమానాల్లో లైటర్లు తీసుకెళ్లేందుకు అనుమతి ఉంది కానీ, డొమెస్టిక్ విమానాల్లో లైటర్లు తీసుకెళ్లే అవకాశం లేదని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం


సీఎంఆర్ఎఫ్ చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి) గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. బుధవారం షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 61మంది లబ్ధిదారులకు రూ.22లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన షాద్‌నగర్‌లో అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ గురించి చైతన్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.

త్వరలో ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్‌ఆర్ఏ పెంపు

త్వరలో ఆర్టీసీ ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంచే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే శంకర్ వెల్లడించారు. బుధవారం షాద్‌నగర్ ఆర్టీసీ డిపోలో షాద్‌నగర్ మీదుగా వెళ్లే మహబూబ్‌నగర్, నారాయణపేట, కర్నూల్ బస్సులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని లాభాల బాటలో నడిపించడమే కాకుండా ఉద్యోగుల భద్రతకు సంబంధించి అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

నేడు ఆదిభట్లకు మంత్రి కోమటిరెడ్డి

ఆదిభట్ల, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గురువారం ఉదయం 11.30 గంటలకు ఆదిభట్ల మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. ఆదిభట్ల నుంచి మంగల్‌పల్లి వరకు రూ25 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి శంకుస్థాపన చేస్తారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



కేశంపేట, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. కొండారెడ్డిపల్లిలో బుధవారం బీఆర్ఎస్ యువ నాయకుడు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దాదాపు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందించారు. కేశంపేట సీఐ బీపీ చెక్ చేయించుకున్నారు. అంతకుముందు మాజీ ఎంపీపీ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల ప్రజలకు యువత ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ గౌడ్‌ను అభినందించారు. మాజీ జడ్పీటీసీ నర్సింగ్‌రావు, ప్యాక్స్ చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, ఏఎంపీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తపేట మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, పార్టీ మండలాధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, పామ్ అంజిరెడ్డి, యారం శేఖర్ రెడ్డి, దశరత్, అంజయ్య, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

శిక్షణ పొందిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బుధవారం ఉద్యోగ నియామక పత్రాలు అందజేసినట్లు టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. 300 మంది ఈడబ్ల్యూఎస్ కేటగిరీ విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో టెక్నికల్ సాఫ్ట్ స్కిల్ విభాగంలో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. యూబీఎస్ కంపెనీ ఇంటర్వ్యూ ప్రక్రియలో 63 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఆరు లక్షల వార్షిక ప్యాకేజీ ఉంటుందని సుంకిరెడ్డి వివరించారు. బుధవారం టాస్క్ కార్యాలయంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్‌సిన్హాతో కలిసి ఉత్తర్వులుఅందజేసినట్లు రాఘవేందర్‌రెడ్డి చెప్పారు.

భక్తులకు చేరువలో కేదార్‌నాథ్

ఎంపీ ఈటల రాజేందర్


భూమిపూజ చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ఆలయాన్ని తలపించేలా ఎల్లంపేటలో కేదార్‌నాథ్ ఆలయాన్ని నిర్మించటం అభినందనీయమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దక్షిణేశ్వర్ కేదారినాథ్ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఎల్లంపేట గ్రామంలో నిర్మిస్తున్న పంచ కేదార్ మందిర్ నందిశిల నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కేదార్‌నాథ్ ఆలయం మాదిరిగా నిర్మిస్తున్న ఈ ఆలయానికి భవిష్యత్తులో మంచి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ జైపాల్ సింగ్ ఠాగూర్, బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి జిల్లా నాయకులు గౌరారం జగన్ గౌడ్, అమరం మోహన్‌రెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, కృష్ణ గౌడ్, శైలజ హరినాథ్, రేణుక జగన్ గౌడ్, వెన్నల రామకృష్ణుడు, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ఆలయం నిర్మించొద్దంటూ నోటీసులు

కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణం చేపట్టవద్దంటూ ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయ కమిటీ దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. కేదార్‌నాథ్ ఆలయ గౌరవం, ప్రతిష్ఠ, ఆదరణకు భంగం కలిగించేలా ఆలయం నిర్మించవద్దంటూ, వెంటనే నిర్మాణ పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేసింది. స్పందించిన దక్షిణేశ్వర్ కేదార్‌నాథ్ మందిర్ కమిటీ ఫౌండర్ జైపాల్ సింగ్ ఠాగూర్ కేదార్‌నాథ్ ఆలయంతో ఇక్కడ నిర్మిస్తున్న ఆలయానికి ఎలాంటి పొంతన ఉండదని వివరణ ఇచ్చి పనులు ప్రారంభించారు.

అపార్‌కు అవరోధాలు!

(5వ పేజీ తరువాయి)

చివర వరకు అన్ని వివరాలను పొందుపరుస్తున్నారు. కార్డులో ప్రతి విద్యార్థికి ఆధార్ వలే 12 అంకెల విశిష్ట సంఖ్య ఉంటుంది. విద్యార్థికి ఆధార్ ఎంత ముఖ్యమో అపార్ కూడా అంతే ముఖ్యమని చెప్పాలి.

10 నుంచి 15 రోజుల సమయం

ఇప్పటి వరకు దీనిపై ఎవరికీ పెద్దగా ఇబ్బందులు ఎదురుకాకపోవడంతో వీటిని సవరించుకోలేదు. ఇపుడు అపార్ నమోదులో పొరపాట్లు బయటకు వస్తున్నాయి. దీంతో 50 శాతానికిపైగా పిల్లలకు యూడైస్ ప్లస్ ఆధార్‌తో సరిపోవడం లేదు. ఈ కారణంగా అపార్ నమోదు కావడం లేదు. విద్యార్థుల ఆధార్ కార్డుల్లో తప్పులు సవరించేందుకు కనీసం 10 నుంచి 15 రోజుల సమయం పడుతోంది. అలాగే పాఠశాల రిజిస్టర్‌లో తప్పుగా నమోదైన వివరాలను సవరించాలంటే కూడా దాదాపు ఇదే సమయం పడుతోంది. మండల వనరుల కేంద్రంలో కోఆర్డినేషన్ ద్వారానే అడ్మిషన్ రిజస్టర్‌లో జరిగిన పొరపాట్లు సరిదిద్దే ఆస్కారం ఉంది. అయితే ఇందుకోసం విద్యార్థుల వివరాలన్నీ తీసుకుని సంబంధిత స్కూల్ ఉపాధ్యాయులు తప్పనిసరిగా మండల వనరుల కేంద్రానికి రావాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులకు అంత సమయం లేకపోవడంతో మరింత ఆలస్యమవుతోంది.

ఎదురవుతున్న సమస్యలు ఇవే

అపార్ ప్రక్రియ సకాలంలో పూర్తయ్యే అవకాశాలు ఏ మాత్రం కనిపించడం లేదు. విద్యార్థులకు సంబంధించిన అడ్మిషన్ రికార్డులో వివరాలు ఆధార్‌లోని వివరాలతో సరిపోలకపోవడమే అసలు సమస్యగా మారింది. అలాగే అపార్ కార్డులో వివరాల నమోదుకు తలిదండ్రుల అనుమతి తప్పనిసరి. చాలా మంది సమాచార, సమన్వయ లోపంతో అంగీకార లేఖ అందించకపోవడంతో వివరాల నమోదుకు అడ్డంకిగా మారుతోంది. వాస్తవానికి అడ్మిషన్ రికార్డులో వివరాల ఆధారంగా యూడైస్ ప్లస్‌ను విద్యాశాఖ వందశాతం పూర్తిచేసింది. ఇదే సమయంలో అపార్ నమోదు మాత్రం అంత సులువుగా పూర్తి కావడం లేదు. ఆధార్‌లో ఇంటి పేరు, లేదా చిరునామాలో ఒక్క అక్షరం తేడా ఉన్నా అపార్‌లో నమోదు కావడం లేదు. ఆధార్ సవరించాలంటే పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రం కచ్చితంగా కావాలి. అనేక మంది చిన్నపిల్లలకు పుట్టిన ఏడాదిలోనే ఆధార్ తీసుకుంటున్నారు. ఇందులో పేర్లు, వివరాలను సరిగా నమోదు చేయడం లేదు. అలాగే మరికొందరు అయిదేళ్ల తరువాత స్కూల్‌కు పంపే సమయానికి పేర్లు మార్చుకుంటున్నారు. ఇవికాక వివరాలు నమోదు సమయంలో చిన్న చిన్న అక్షరదోషాలతో పేర్లు, చిరునామాలు నమోదవుతున్నాయి.

రుణమాఫీకి గ్రీన్ సిగ్నల్


మాట్లాడుతున్న చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 22: ఎట్టకేలకు ఘట్‌కేసర్ సహకార సంఘంలో గతంలో రుణాలు పొందిన రూ. 2లక్షలలోపు రుణం ఉన్న రైతులందరికీ రుణమాఫీ అయ్యిందని సహకార సంఘం చైర్మన్ సిగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. బుధవారం సహకార సంఘం కార్యాలయంలో ఆయన డైరెక్టర్లతో కలిసి మాట్లాడుతూ రుణమాఫీపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు తెలిపారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న రైతన్నలకు ప్రభుత్వం శుభవార్త చెప్పిందన్నారు. ఘట్‌కేసర్ సహకార సంఘంలో 1,230 ఖాతాలు ఉండగా అందులో రూ.లక్ష వరకు ఉన్న రైతులు 907 మంది, రూ.1.5 లక్షల వరకు ఉన్న రైతులు 201మంది, రూ.2 లక్షల వరకున్న వారు 122 మంది ఉన్నట్లు తెలిపారు. ఘట్‌కేసర్ సహకార సంఘంలో రైతులకు రుణమాఫీ జరుగకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బద్దం అనంతరెడ్డి, ఎండీ రహుల్‌రాజ్, డైరెక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, జిల్లాల పోచిరెడ్డి, సీహెచ్ ధర్మారెడ్డి, ఉదయ్‌కుమార్‌రెడ్డి, జడిగె రమేష్, వెంకటేష్, ఇటికాల రామకృష్ణారెడ్డి, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి


మాట్లాడుతున్న మల్లేష్‌పటేల్

పూడూరు, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలని సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు మల్లేష్ పటేల్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మన్నెగూడలో బీజేపీ మండల అధ్యక్షుడు తుంపల్లి రాఘవేందర్ ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేందుకు నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షుడు సిద్ధంగా ఉండాలని సూచించారు. గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటన్న, బీజేపీ నాయకులు జంగయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు శ్రీశైలం, పూడూరు మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు, పూడూరు బూత్ అధ్యక్షుడు సుభాన్, మండల ఉపాధ్యక్షుడు కృష్ణ, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సర్వాయి పాపన్న


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సర్దార్ సర్వాయి పాపన్న పోరాట యోధుడని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఈనెల 31న నిర్వహించే బహుజన విప్లవ వీరుడు, పోరాట యోదుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం విజయవంతంపై బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. తాలుకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమహేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కా అల్లాజీ గౌడ్, ప్రధాన కార్యదర్శి గంగ రవీందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కార్యక్రమ విజయవంతంపై చర్చించారు. అనంతరం గౌడ సంఘం నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి అభినందించారు. పాపన్న విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రికను నిర్వాహకులు ఆయనకు అందజేశారు. గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, నాయకులు గజ్జె పెద్ద బాలకృష్ణ, ఆమనగల్లు మండల అధ్యక్షుడు చుక్క నిరంజన్‌గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సతీష్ గౌడ్, సంఘం నాయకుఉల తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పుల సదస్సును విజయవంతం చేయాలి


మాదిగ కళాబృందం రథయాత్రలో నాయకులు

మహేశ్వరం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం సాగే అంతిమ లక్ష్య సాధనలో భాగంగా నిర్వహించే హైదరాబాద్ సదస్సుకు వేల గొంతులు, లక్ష డప్పులతో చీమల దండులా కదం తొక్కాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ మండల బాధ్యులు బక్కని రవి, మండలాధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కోళ్లపడకల్, దుబ్బచర్ల, పోరండ్ల, సుభాన్‌పూర్, మాణిక్యమ్మగూడ గ్రామాల్లో మాదిగ కళాబృదం రథయాత్ర నిర్వహించారు. విజయవంతానికి ఈ నెల 28న మహేశ్వరంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో నిర్వహించే సభకు చీమల దండులా మాదిగలందరూ తరలివచ్చి వర్గీకరణ వద్దంటున్న వారికి మాదిగల సత్తా ఏంటో చూపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు వత్తుల రఘుపతి, చంద్రయ్య, నందం, బక్కని రవి, గణేష్, నర్సింహ, మద్దిలేటి మాదిగ, ప్రశాంత్, ఆగమయ్య, జంగయ్య, స్వామి, ఉపేంద్ర, శంకరయ్య, నర్సింహ, శ్రీహరి, చందు, యాదగిరి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయాలి

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని జంగారెడ్డిపల్లి నుంచి పోలెపల్లి గేటు మీదుగా మాడ్గుల మండలం చంద్రాయన్‌పల్లి వరకు పాడైన బీటీ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేసి డబుల్ రోడ్డుగా విస్తరించాలని పోలెపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని కోరారు. బుధవారం పోలెపల్లిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యేకు మాజీ ఉప సర్పంచ్ దారెడ్డి అంజన్ రెడ్డి , ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవిల ఆధ్వర్యంలో నాయకులు, గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. మూడు జిల్లాలను కలిపే బీటీ రోడ్డు ఏళ్ల కాలంగా నిర్వాహణ లేక పూర్తిగా పాడై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వారు పేర్కొన్నారు. వీలైనంత త్వరగా మరమ్మతులు చేయించడంతో పాటు డబుల్ రోడ్డుగా విస్తరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకులు జగన్, కృష్ణనాయక్, బాల్‌రామ్, అభినవ్ రెడ్డి, ఫరీద్, మహేశ్, నాజర్, ప్రేమలత, జయమ్మ, నాగమణి, గోవర్ధన్ రెడ్డి, శ్రీశైలం, జగన్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

చేవెళ్ల, జనవరి 22(ఆంధ్రజ్యోతి): వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై డ్రైవ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై సంతోష్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 25 మందికి చలాన్లు విధించినట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో చాలా వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేవని తెలిపారు. మరికొందరు చాలా కాలంగా తమ బైక్‌లకు నెంబరు వచ్చినా పెట్టుకోలేని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యంప్రియులకు బంపరాఫర్

మేడ్చల్ టౌన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌లో వైన్‌షాపుల యజమానులు బంపరాఫర్ ప్రకటించారు. నిల్వ ఉన్న, ఎక్స్‌పైరీకి దగ్గర్లో ఉన్న బీర్ల రేటును భారీగా తగ్గించి అమ్ముతున్నారు. రూ.220 ఉన్న బీరు బాటిల్‌ను ఏకంగా రూ.150కి విక్రయిస్తున్నారు. అయినా మందుబాబులు ముందుకురావడం లేదు. స్టాక్ అమ్ముకోవడానికి వేసే ఎత్తుగడ అని మద్యంప్రియులు మండిపడుతున్నారు. గడువు ముగిసే బీర్లను విక్రయించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్న వైన్ షాపులపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కుర్మిద్దలో పైప్‌లైన్‌కు మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



యాచారం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర్మిద్ద గ్రామంలో గల 1,2వ వార్డుల్లో ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో కుర్మిద్దలో తాగునీటి కటకట శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో జి.నరేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజులు స్పందించారు. డీఈ రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్ గ్రామంలో పర్యటించారు. మూడు చోట్ల పైప్‌లైన్‌కు మరమ్మతులు చేశారు. నల్లాలకు, పైప్‌లకు సింగిల్‌ఫేజ్ మోటార్లు పెడితే మోటార్లను సీజ్ చేయాలని డీఈ రాజు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. కృష్ణానీటిలో బోరు వాటర్ కలిపి ప్రజలకు పంపిణీ చేయరాదని ఆదేశించారు.

అర్హులందరికీ పథకాల వర్తింపు



మొయినాబాద్ రూరల్ : బాకారం జాగీర్ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

- గ్రామ, వార్డు సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు
- పథకాల ఎంపికకు లబ్ధిదారుల జాబితా ప్రదర్శన



చౌదరిగూడ: పద్మారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాదనగర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల అమలుపై వదంతులను నమ్మకండి.. అర్హులకు పథకాలు అందకుంటే స్వయంగా వచ్చి ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయండి.. అర్హులను గుర్తించి ప్రభుత్వం ప్రకటించిన ప్రతీ పథకాన్ని అందేలా చర్యలు తీసుకుంటాం.. ప్రతీ పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ప్రభుత్వ లక్ష్యం.. కొన్ని సందర్భాల్లో సాంకేతిక లోపాల వల్ల కొంత ఇబ్బందులు తలెత్తున్నాయని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్నగర్ పట్టణంలోని 13వ వార్డు సభలో పాల్గొన్నారు.

షాద్నగర్ రూరల్ : బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందని, ప్రజా పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. ఫరూఖ్నగర్ మండలం ఎల్లంపల్లి సభలో ఆయన పాల్గొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి మంజూరు కాగా ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

చౌదరిగూడ : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కొందుర్గు, జిలేడ్ చౌదరిగూడ మండల పరిధిలోని పర్వతాపూర్, పద్మారం, వీరన్నపేటలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. **మంచాల** : చిత్తాపూర్, ఆరుట్ల, కాగజ్ఘట్, కొర్రవానితండా, బోడకొండ, రంగాపూర్, దాద్పల్లిలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దారు ప్రసాద్రావు, తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేవిలా చూస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్రెడ్డి అన్నారు. ఎల్గొండగూడ, రేగడిదోస్వాడ, హైతాబాద్ గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఎల్గొండగూడలో నిర్వహించిన సభలో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళతో కలిసి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రూ.10కోట్ల 35 లక్షలతో షాద్నగర్-కంది లింక్ హైవే ఆస్పల్లిగూడ స్టేజి నుంచి ఆస్పల్లిగూడ వరకు డబుల్రోడ్డు, ఆస్పల్లిగూడ, ఎల్గొండగూడ, మీరాపూర్ వరకు, మల్లారెడ్డిగూడ స్టేజి నుంచి ఎర్రోనిగూడ వరకు సింగల్ బీటీ రోడ్డు పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని, ఎల్గొండగూడకు ఆర్టీసీ బస్సు సౌకర్యాం వారం రోజుల్లో కల్పిస్తామన్నారు. సర్దార్నగర్ ఏఎంసీ చైర్మన్ సురేందర్రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో అపర్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్ : అర్హులైన ప్రతిపేదవాడికి సంక్షేమపథకాలు అందిస్తామని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. బాకారం జాగీర్, కాశీంబౌలిలో సభలు నిర్వహించగా యాదయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గౌతమ్కుమార్, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్పల్లి : ప్రజలు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని శంకర్పల్లి డీటీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. మహాలింగపురం, మాసానిగూడ, మోకిల తండా, రావులపల్లి కలాన్, సంకేపల్లి, మహారాజ్పేట్లో గ్రామసభలు నిర్వహించారు. మహారాజ్పేట్ మాజీ సర్పంచ్ నర్సింహరెడ్డి, కార్యదర్శులు రమ్య, ప్రమీల, పుష్పలతలున్నారు.

ఇబ్రహీంపట్నం : అర్హులైన వారికి దశలవారీగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్ తెలిపారు. 9వ వార్డు సభలో దరఖాస్తులు స్వీకరించారు. కౌన్సిలర్ మమత, కో ఆప్షన్ సభ్యుడు రాంరెడ్డి, వార్డు ప్రత్యేకాధికారి మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : బీఆర్ఎస్ నాయకులు పథకాల పేరుతో అందినంత దండుకున్నారే తప్ప.. పేదలకు చేసిన మేలు ఏమీలేదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పోలెపల్లి, మంగళపల్లి, మేడిగడ్డ తండా, రాంనుంతల, సీతారాంనగర్తండా, శెట్టిపల్లి, శంకర్ కొండతండా, సింగంపల్లి గ్రామాలతోపాటు ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధి 6వార్డుల్లో సభలు నిర్వహించారు. పోలెపల్లి సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మున్సిపాలిటీతో పాటు పలు గ్రామాల్లో కొందరు తమకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు రాలేదని అధికారులతో వాదనకు దిగగా.. పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని.. రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. మార్కెట్ చైర్పర్సన్ గీతనర్సింహ, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్గౌడ్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, మాజీ సర్పంచ్ బాల్రామ్, ఉప సర్పంచ్ అంజన్రెడ్డి, ఎంపీటీసీ శ్రీను, ఎంపీడీవో మాధురి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జగన్ ఉన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ సభల్లో చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్చైర్మన్ దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : చరికొండ, కర్కల్ పహాడ్, మర్రిపల్లి, రేఖ్యతండా, సాలార్పూర్, న్యామతాపూర్లో సభలు నిర్వహించారు. కడ్తాల సభలో ఎమ్మెల్యే కసిరెడ్డి పాల్గొన్నారు. స్పెషలాఫీసర్ రామేశ్వరిదేవి, ఎంపీడీవో సుజాత, తహసీల్దార్ ముంతాజ్, ఏవో శ్రీలత, డీసీసీ ప్రతినిధి శ్రీనివాస్రెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ గీత నర్సింహ, వైస్చైర్మన్ భాస్కర్రెడ్డి, పీఏసీఎస్, ఏఎంసీ డైరెక్టర్లు వెంకటేశ్, డైరెక్టర్ నరేశ్నాయక్లున్నారు.

తలకొండపల్లి : హర్యానాయక్ తండా, పూల్సింగ్ తండా, రాంపూర్, మాదాయిపల్లి, చౌదర్పల్లి, చెన్నారం, తుమ్మలకుంట తండా, వెంకటాపూర్ తండా, బల్సులపల్లి, వెంకటాపూర్లో సభలు ప్రశాంతంగా జరిగాయి. ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున ఎంపీవో రఘు, తదితరులున్నారు.

మాడ్గుల : అవురుపల్లి సభలో ఎమ్మెల్యే కసిరెడ్డి, ఎంపీడీవో పద్మావతి, ఎంఈవో సర్దార్నాయక్, చైర్పర్సన్ గీతనర్సింహ, మాజీ చైర్మన్ కిషన్రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాచారం : చౌదర్పల్లి, దర్మన్నగూడ, గున్గల్, గడ్డమల్లాయగూడ, చిన్నతూండ్ల, యాచారం గ్రామాల్లో .. ప్రజలు మాకెందుకు ఇందిరమ్మ ఇల్లు రాలేదు.. మేం పేదోళ్లమే కదా.. చిన్నపాటి ఇంట్లో కాలం వెల్లదీస్తున్నామని జనం అధికారులకు మొరపెట్టుకున్నారు. పేదలకు ఇండ్లు రాలేదని బీజేపీ, సీపీఎం కార్యకర్తలు అధికారుల ముందు ఆందోళనకు దిగారు. ఇందిరమ్మ ఇంటి కోసం జనం భారీగా దరఖాస్తు చేసుకున్నారు. సాగు చేసుకుంటున్న భూమి సాగుకు యోగ్యంగా లేని జాబితాలో చేర్చారని.. న్యాయం చేయాలని చౌదర్పల్లి గ్రామ రైతులు ఎంపీడీవోకు వివరించారు. తహసీల్దార్ అయ్యప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్కు గ్రామసభ గొడవ..

యాచారం మండలం గడ్డమల్లాయగూడ గ్రామసభలో జరిగిన గొడవ పోలీస్స్టేషన్ వరకెళ్లింది. గ్రామానికి చెందిన ఇక్కె అంజయ్య మద్యం సేవించి మాజీ సర్పంచ్ జి.సురేందర్రెడ్డి మాట్లాడుతుండగా వచ్చి బూతులు తిట్టారు. ఇండ్లెవరికి ఇచ్చావ్? నా ఇల్లు ఎందుకు కొట్టేశారు? అంటూ బూతులు తిట్టాడు. దాంతో గ్రామ సభలో ఉన్న ప్రజలు కొందరు అతడిని అడ్డుకోబోతే.. వారిని కూడా దూషించాడు. ఓ దశలో అధికారులపైకి వెళ్లడానికి యత్నించడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. అనంతరం మాజీ సర్పంచ్ సురేందర్రెడ్డి బుధవారం రాత్రి యాచారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కందుకూరు : రేషన్కార్డు రాలేదని ఆందోళన చెందవద్దని ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతోందని, ఎంపీడీవో సరిత, తహసీల్దార్ గోపాల్లు తెలిపారు. దెబ్బడగూడ, జైత్వారం, బైరాగిగూడ, కటికపల్లి, కొత్తూ రు, సార్లరావులపల్లి, ఆకులమైలారం, చిప్పలపల్లి, మురళీనగర్, జబ్బార్గూడలో అధికారులు ఆధ్వర్యంలో సభలు నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పథకాలు మంజూరు చేయడం లేదని దెబ్బడగూడ మాజీ సర్పంచ్ జంగయ్య సభ వేదిక వద్ద నేలపై కూర్చొని నిరసన తెలిపారు. గ్రామస్తులు మద్దతు తెలుపడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది.

శంషాబాద్ : అర్హులందరూ రేషన్ కార్డులు పొందాలని మున్సిపల్ చైర్పర్సన్ సుష్మామహేందర్రెడ్డి అన్నారు. 23వ వార్డులో కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్రెడ్డి అధ్యక్షతన జరిగిన సభకు హాజరై ప్రసంగించారు.

శంషాబాద్ రూరల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని తహసీల్దార్ రవీందర్దత్ అన్నారు. చిన్నగోల్కొండ సభలో పాల్గొన్నారు. నర్కూడ, రామాంజాపూర్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శేఖర్యాదవ్ పాల్గొన్నారు.

కేశంపేట : లింగంధన, బొదునంపల్లి, చింతకుంటపల్లి, ఇప్పలపల్లి, కొనాయపల్లి, కొండారెడ్డిపల్లి, మంగళగూడ, పొల్కొనిగుట్టతండా, పుట్టోనిగూడ, సంతాపూర్, తొమ్మిదిరేకుల, తూర్పుగడ్డ తండాలలో సభలు నిర్వహించారు. ఇప్పలపల్లిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో తమ పేర్లు లేవని ప్రజలు అధికారులను నిలదీశారు. లింగంధనలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేశారని ప్యాక్స్ డైరెక్టర్ మధుసూదన్గౌడ్ అధికారులను ప్రశ్నించగా.. సమాధానం సంతృప్తి చెందేలా లేదని తెలిపారు. తహసీల్దార్ ఆజం అలీ, ఎంపీడీవో రవిచంద్రకుమార్రెడ్డి పాల్గొన్నారు.

కొత్తూర్ : మున్సిపాలిటీలోని పలు వార్డులతో పాటు, మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన, నూతన దరఖాస్తులను స్వీకరించారు. కౌన్సిలర్ హేమదేవేందర్ముదిరాజ్, అనితాశ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, కమిషనర్ బాలాజీ, ఎంపీవో విజయలక్ష్మీ, ఆర్ఐ రాంబాబు తదితరులన్నారు.

రెండోరోజు 360 సభలు

(3వ పేజీ తరువాయి)

నుంచి మళ్లీ దరఖాస్తులు తీసుకున్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలోని 8వ వార్డులో నిర్వహించిన గ్రామ సభల్లో కలెక్టర్ సి. నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ నెల 24 వరకు ఈ గ్రామ సభలు కొనసాగనున్నాయి. రెండో రోజు జిల్లావ్యాప్తంగా 199 గ్రామ సభలు, 161 వార్డు సభలు నిర్వహించారు. కాగా, యాచారం మండలం గడ్డమల్లాయగూడ, ధర్మన్నగూడ తండాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. గడ్డమల్లాయగూడ గ్రామ సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ వివాదం గొడవ పోలీస్స్టేషన్ వరకు వెళ్లింది. యాచారం మండలంలో రేషన్ కార్డుల కోసం 515, ఇందిరమ్మ ఇళ్ల కోసం 447, రైతు భరోసాకు 37, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకి 238 దరఖాస్తులు వచ్చాయి. కేశంపేట మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం 562, ఇందిరమ్మ ఇళ్ల కోసం 77, ఆత్మీయ భరోసాకు ఆరు దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై అధికారులను ప్రజలు నిలదీశారు. ఆమగల్లు మండలం పోలేపల్లి, మాడ్గుల మండలం ఆవురుపల్లి, కడ్తాల్ మండల కేంద్రాల్లో జరిగిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఆమగగల్లు మున్సిపాలిటీలో కమిషనర్ వసంత లబ్ధిదారుల జాబితా ప్రదర్శించారు. కొత్త దరఖాస్తులను స్వీకరించారు. షాబాద్ మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ పాల్గొన్నారు. ఫరూక్నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామ సభకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. రూ.20 లక్షలతో నిర్మించనున్న జీపీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఇబ్రహీంపట్నం మండలంలో నాలుగు గ్రామ పంచాయతీల్లో గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం 365, ఇందిరమ్మ ఇళ్ల కోసం 202, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 36, రైతు భరోసాకు ఏడు దరఖాస్తులు వచ్చాయి. ఇబ్రహీపట్నం మున్సిపాలిటీలోని 8వ వార్డులో సభ నిర్వహించారు. రేషన్ కార్డుల కోసం 383, ఇందిరమ్మ ఇళ్ల కోసం 294 దరఖాస్తులు వచ్చాయి. మహేశ్వరం మండలంలోని కేసీ తండా, మోహబత్ నగర్, మన్సాన్పల్లి, కోళ్లపడకల్, నాగిరెడ్డిపల్లి, నాగారం, పడమటి తాండ, మాణిక్యమ్మగూడ, నందుపల్లిలో సభలు నిర్వహించారు.

ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి

- ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం
- జిల్లావ్యాప్తంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు
- విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీలు
- పాల్గొన్న పోలీసు, రవాణా సిబ్బంది



షాద్నగర్ : ర్యాలీలో విద్యార్థులు, పోలీస్, ఆర్టీఏ అధికారులు

శంషాబాద్ రూరల్/షాద్నగర్/ఆమనగల్లు/కడ్తాల్ /ఇబ్రహీంపట్నం/ కేశంపేట /చేవెళ్ల/ శంకర్పల్లి/ యాచారం/షాబాద్/కొత్తూర్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ట్రాఫిక్ ఏసీపీ అరికె నాగభూషణం అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం శంషాబాద్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికలు విద్యార్థులు, ఎంఈవో లక్ష్మణ్ నాయక్తో కలిసి పట్టణంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ సీఐ రాజు, ఎస్సైలు, ఉపాధ్యాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా, ట్రాఫిక్ నిబంధనలతోనే ప్రమాదాలను నివారించని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్నగర్ పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. సివిల్, ట్రాఫిక్, ఆర్టీఏ అధికారులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ వసంత, తహసీల్దార్ లలిత, ఎస్ఐ వెంకటేశ్, ఎంఈవో పాండులు పిలుపునిచ్చారు. ఆమనగల్లు పట్టణంలో బాలుర, బాలికల, బస్టాండ్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత నియమాల గురించి ప్రజలకు, వాహన దారులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కుసుమ మాధురి, కౌన్సిలర్ లక్ష్మణ్, తదితరులున్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతీఒక్కరు బాగాస్వాములు కావాలని సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్, ఎంఈవో సత్యనారాయణ లు పిలుపునిచ్చారు. కడ్తాల మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్ఐ కిషన్, హెచ్ఎం జంగయ్య పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని మండల విద్యాధికారి హీర్యానాయక్ అన్నారు. ఇబ్రహీంపట్నంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల హెచ్ఎంలు వెంకట్రెడ్డి, లావణ్య, పీడీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కేశంపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం విద్యావతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. స్వీయ రక్షణతో పాటు కుటుంబ క్షేమం కోసం వాహనదారులు హెల్మెట్ ధరించాలని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, ఎంఈవో పురందాస్ తెలిపారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలో సివిల్, ట్రాఫిక్ పోలీస్ల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ ఏఎస్సై చందర్నాయక్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శంకర్పల్లి మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్కుమార్ తెలిపారు. శంకర్పల్లి మున్సిపల్, మండల పరిధిలోని జన్వాడ గ్రామంలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీఐ సునీత, ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఏఎస్సై అశోక్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి. జన్వాడ మాజీ సర్పంచ్ లలిత, ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలని యాచారం మండల కేంద్రంలో విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మధు, ఎంఈవో పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, హెచ్ఎం నర్సింహ పాల్గొన్నారు. ప్రతీఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్నాయక్ అన్నారు. షాబాద్లో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుశీల, మండల కార్యదర్శి కృష్ణ ప్రధానోపాధ్యాయులు గోవిందు, వసంత, యామిని, విద్యార్థులు పాల్గొన్నారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కొత్తూర్ మున్సిపల్ చైర్పర్సన్ లావణ్యదేవేందర్యాదవ్, ఇన్స్పెక్టర్ నర్సింహారావులు సూచించారు. మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమిషనర్ బాలాజీ, ఎంఈవో అంగోర్నాయక్, కౌన్సిలర్లు మాధవిగోపాల్, ప్రసన్నలత యాదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



శంషాబాద్ రూరల్ : ర్యాలీలో ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం, సీఐ రాజు విద్యార్థులు



ఆమనగల్లు : ర్యాలీని ప్రారంభిస్తున్న కమిషనర్ వసంత, తహసీల్దార్ లలిత, ఎంఈవో పాండు



మాట్లాడుతున్న వెంకట్రాంరెడ్డి

ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యం

షాద్నగర్ అర్బన్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమ కారుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం షాద్నగర్ అధ్యక్షుడు పి.వెంకట్రాంరెడ్డి తెలిపారు. షాద్నగర్లో బుధవారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాధనకు పోరాడిని వారికి సంక్షేమ ఫలాలను అందిస్తానని సీఎం రేవంత్రెడ్డి ఇచ్చిన వాగ్దానాన్ని గుర్తుచేశారు. ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసి ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో సంక్షేమ సంఘం సభ్యులు పినపాక ప్రభాకర్, నక్కల వెంకటేష్గౌడ్, జంగారి నర్సింహ, రవి, మహ్మద్ సిరాజుద్దీన్, సిద్దుల శ్రీనాథ్, ఎం. శరత్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే దీక్షలు

తలకొండపల్లి, జనవరి 22(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం ఎంతటి పోరాటానికైన వెనుకాడబోమని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలోచేపట్టిన రిలే దీక్షలు బుధవారం 82వ రోజుకు చేరాయి. జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

లారీ ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

శంషాబాద్ రూరల్, జనవరి 22 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని మహిళ మృతిచెందిన ఘటన బుధవారం శంషాబాద్ పోలీస్స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై నర్సింహారావు కథనం మేరకు.. మండల పరిధిలోని పాల్మాకుల వద్ద హైదరాబాద్-బెంగుళూర్ జాతీయ రహదారిపై రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని(50-55) మహిళను శంషాబాద్ నుంచి షాద్నగర్ వైపు వెళ్తున్న లారీ ఢీకొంది. దాంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. స్థానికులు డయల్ 100కు కాల్ చేయగా పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. కాగా, కొంతకాలంగా ఆమె పాల్మాకుల ప్రాంతంలో బిక్షాటన చేసిందని స్థానికులు తెలిపారు. లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని మార్చురీలో భద్రపర్చినట్లు వారు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మరొకరు..

షాద్నగర్ రూరల్, జనవరి 22(ఆంధ్రజ్యోతి): షాద్నగర్ పట్టణంలోని సంగమేశ్వర లాడ్జిలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందింది. ఇన్స్పెక్టర్ విజయ్కుమార్ కథనం ప్రకారం.. ఫరూఖ్నగర్ మండలం కందివనం శివారులోని పిట్టలగడ్డకు చెందిన శివలీల(35) భర్త ఎనిమిదేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో కుమారుడితో కలిసి షాద్నగర్లో నివాసముంటోంది. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తోంది. రెండు రోజుల క్రితం లాడ్జిలో రూమ్ బుక్ చేసుకుంది. ఎంతకూ బయటికి రాకపోవడంతో బుధవారం సాయంత్రం సిబ్బంది తలుపులు తీసి చూడగా అచేతన స్థితిలో ఉంది. సిబ్బంది సమాచారం మేరకు పోలీసులు షాద్నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు అప్పటికే మృతిచెందిందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి



పనులు ప్రారంభిస్తున్న రాంపాల్ నాయక్

ఆమనగల్లు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల్లో సమస్యల సత్వర పరిష్కారానికి మున్సిపల్ పాలకవర్గం చొరవ చూపాలని ఎన్బీసీ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు తల్లోజు ఆచారి కోరారు. మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలిపేందుకు ప్రజలంతా పాలకవర్గానికి సహకరించాలని కోరారు. 6వ వార్డు సాయినగర్ కాలనీలో మున్సిపాలిటీ నిధులు రూ.5 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు బుధవారం కౌన్సిలర్ దివ్య శ్రీకాంత్ సింగ్, వైస్చైర్మన్ దుర్గయ్య, మాజీ జడ్పీటీసీ హరిప్రసాద్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్ శంకుస్థాపన చేశారు. ఎన్బీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కౌన్సిలర్లు విజయ్కృష్ణ, చెన్నకేశవులు, యాదమ్మశ్రీశైలం యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత రాజకీయాలతో మున్సిపాలిటీని ఆగం చేయొద్దు

చేవెళ్ల జనవరి 22(ఆంధ్రజ్యోతి): పార్టీ ఏదైనా రాజకీయ, వ్యక్తిగత స్వలాభాలు మానుకోని 12 గ్రామాలతో కూడిన చేవెళ్ల మున్సిపాలిటీని ఏర్పాటు చేయాలని, వ్యక్తిగత రాజకీయాలతో మున్సిపాలిటీని ఆగం చేయొద్దని బీజేపీ చేవెళ్ల మండలాధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, యువ నాయకుడు డాక్టర్ మాల్గారి వైభవ్రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు కాబోతున్న చేవెళ్ల మున్సిపాలిటీని ప్రజలంతా స్వాగతిస్తున్నారని చెప్పారు. అయితే, 8 గ్రామాలతో కాకుండా 12 గ్రామాలతో కూడిన మున్సిపాలిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొందరు నాయకులు స్వార్థరాజకీయల కోసం చేవెళ్లకు దగ్గరలో ఉన్న గ్రామాలైన కందవాడ, పలుగుట్ట, పామెన, మల్లారెడ్డిగూడ గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేయకపోవడం వెనుక రాజకీయ కుంభకోణ రహస్యం దాగి ఉందన్న అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. కందవాడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న రబ్బర్ కంపెనీ యాజమాన్యం అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతోనే చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ఆ గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో చేర్చడం లేదని ఆరోపించారు. చేవెళ్ల మున్సిపాలిటీ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ నేతలు ఢీల్లీ నేతలు భాగస్వాములవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగురుతుందన్న భయంతో ముందస్తుగా ముస్లిం ఓటర్లు ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేస్తున్నారని వారు ఆరోపించారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



కందుకూరు, జనవరి 22(ఆంధ్రజ్యోతి): భక్తుల కొంగు బంగారం పులిమామిడి చీకటి వేంకటేశ్వరస్వామి ఆలయం, విష్ణు కుండినుల, అక్కన్న మాదన్నల మొక్కులు తీర్చిన ఆపదమొక్కులవాడు, ఆదిశంకరాచార్యులు దర్శించిన పుణ్యక్షేత్రంలో ఫిబ్రవరిలో ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహించడానికి ఏర్పాటు చేసినట్లు ఆలయ ట్రస్టు చైర్మన్ రాజశేఖరశర్మ తెలిపారు. బుధవారం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని కలెక్టర్ నారాయణరెడ్డికి అందజేశారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

ఇబ్రహీంపట్నం, జనవరి 22(ఆంధ్రజ్యోతి): 33/11 కేవీ ఇబ్రహీంపట్నం సబ్స్టేషన్లో మరమ్మతుల కారణంగా నేడు టౌన్ ఫీడర్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీ సీతారాములు చెప్పారు. ఎంబీఆర్నగర్, శేరిగూడ, కర్నంగూడ, చెర్లపటేల్గూడ, ఖనాపూర్, గురునానక్ వర్సిటీ ఏరియాలో ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

సంక్షిప్తంగా..

షాద్నగర్ అర్బన్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రికెట్ పోటీలో కోర్టులో విధులు నిర్వహిస్తున్న పోలీసుల జట్టుపై న్యాయవాదుల జట్టు విజయం సాధించింది. షాద్నగర్ మినీ స్టేడియంలో బుధవారం పోలీసు సిబ్బంది ఒక జట్టుగా, న్యాయవాదులు మరో జట్టుగా క్రికెట్ పోటీ జరిగింది. ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న పోలీసు జట్టు 12 ఓవర్లలో 75 పరుగులు చేయగా, ఆ తరువాత బ్యాటింగ్ చేసిన న్యాయవాదుల జట్టు 11 ఓవర్లలో 77 పరుగులు చేసి విజయం సాధించింది. న్యాయవాది కందూరు మనోహర్రెడ్డి 40 పరుగులు చేసి బెస్ట్ బ్యాట్స్మ్యాన్గా, మరో న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ 18 పరుగులు చేసి నాటౌట్గా నిలిచారు. చౌదరిగూడ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ శ్రీశైలం మంచి బౌలింగ్ ప్రదర్శన కనబర్చారు. ఈ సందర్భంగా పోటీల్లో విజయం సాధించిన న్యాయవాదుల జట్టును బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్రాజు, కెప్టెన్ గుండుబాయి శ్రీనివాస్రెడ్డిలు ఇతర న్యాయవాదులు అభినందించారు.

కొత్తూర్ : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్యదేవేందర్యాదవ్ అన్నారు. మున్సిపాలిటీలోని 11వార్డులో కౌన్సిలర్ ప్రసన్నలతయాదయ్య ఆధ్వర్యంలో 5లక్షల రుపాయలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మిగిలిపోయిన సీసీ రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ శ్రీనివాస్, జంగగళ్ల కృష్ణయ్య, శ్రవణ్, యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కందుకూరు మండలానికి ఎస్డీఎఫ్ కింద రూ.కోటీ 63లక్షల నిధులు మంజూరు చేసినట్లు మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నిరంతరం పనిచేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సరస్వతిగూడకు రూ.9లక్షలు, లేమూరుకు రూ.20లక్షలు, బైరాగైడకు రూ.9లక్షల50వేలు, తిమ్మాపురం గ్రామానికి రూ.9లక్షలు, మాదాపురం గ్రామానికి రూ.10లక్షల యాభై వేలు, ఆకులమైలారం గ్రామానికి రూ.9లక్షల యాభై వేలు, మీర్కాన్పేటకు రూ.10లక్షల 50వేలు, ముచ్చర్లకు రూ.9లక్షల 50వేలు, దుబ్బడగూడకు రూ.11లక్షలు, కందుకూరుకు రూ.19లక్షలు, నేదునూరుకు రూ.14లక్షలు, బాచుపల్లికి రూ.9లక్షల 50వేలు, పులిమామిడికి రూ.9లక్షలు, పెద్దమ్మతండాకు రూ.13లక్షల 50వేలు మంజూరైనట్లు ఆయన తెలిపారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ స్థాయి నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో వివిధ రకాల ప్రశ్నలను ఎలా పూర్తి చేయాలన్నది ఉపాధ్యాయ బృందం తగు శిక్షణ నిస్తుందని ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ టెస్టులో పాల్గొన్న విద్యార్థులకు నగదు అవార్డుతోపాటు మెడల్స్, సర్టిఫికెట్లను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల డీన్ రాకేష్, కార్యక్రమ కో ఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల : మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10.43 కోట్లతో చేపట్టే పనుల రూపకల్పనకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్రెడ్డి సోదరుడు మనోహర్రెడ్డి, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి విద్యాశాఖ రాష్ట్ర ఎస్ఈ షఫీ కళాశాలలు, నిధులు మంజూరైన పాఠశాలలను పరిశీలించారు.

కల్లుగీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడిగా రవీందర్గౌడ్



రవీందర్గౌడ్ను సన్మానిస్తున్న డైరెక్టర్లు

కొత్తూర్, జనవరి 21(ఆంధ్ర జ్యోతి): మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ కల్లుగీత కార్మిక సంఘం నూతన అధ్యక్షుడిగా చిందకింది రవీందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం స్థానిక కల్లు సొసైటీలో కోఆపరేటివ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్, జూనియర్ అధికారి శ్రీలేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో మొదటగా మెంబర్లు, డైరెక్టర్లను ఎన్నుకున్నారు. అ తర్వాత డైరెక్టర్లు నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. వైస్ ప్రసిడెంట్గా రేనట్ల దేవేందర్గౌడ్, డైరెక్టర్లుగా కొండ ఈశ్వరయ్యగౌడ్, జంగయ్యగౌడ్, మల్లయ్యగౌడ్లను ఎన్నుకున్నారు.